రూ.5లక్షల నష్ట పరిహారం చెల్లించాలి

సంపూర్ణ తెలంగాణ సాధనకు కదలాలి

- హైకోర్టు విభజన త్వరగా పూర్తిచేయాలి
- రైతు కుటుంబాలను పరామర్శించిన కోదండరాం

నవతెలంగాణ-సిద్దిపేట టౌన్

ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతు కుటుంబానికీ ప్రభుత్వం రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ప్రొఫెసర్ కోదండరాం డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా గజ్వేల్ మండలం లింగరాజుపల్లి నుంచి రైతు ఐకాస బస్సు యాత్ర ప్రారంభమైంది. ఐకాస ఛైర్మన్ కోదండరాం, నాయకులు గ్రామంలో పంటలను పరిశీలించారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుంటుంబాలను కలిసి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ.. రైతులకు పూర్వ వైభవం తెచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఎండిన పంటలకు బీమా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. రుణమాఫీ చేసినందున బ్యాంకులు ఇబ్బంది పెట్టకుండా వెంటనే రుణాలు ఇవ్వాలని సూచించారు. రైతులు పంటలు కోల్పోయి దుర్భర పరిస్థితుల్లో ఉన్నారన్నారు. అనంతరం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కోదండరాం మాట్లాడుతూ.. సంపూర్ణ తెలంగాణ సాధన కోసం ఉద్యోగులు, కార్మికులు కదలాలని కోరారు. రాష్ట్ర విభజన సంపూర్ణం కాలేదన్నారు. ఇంకా మూడు రంగాల్లో విభజన జరగాల్సి ఉందని, ఏడాది లోపే విభజన పూర్తి చేయాలనే నిబంధన ఉన్నప్పటికీ జాప్యమవుతోందని పేర్కొన్నారు. ఈ నెల 6న ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని సంపూర్ణ తెలంగాణ సాధన కోసం పోరాడాలన్నారు. హైకోర్టు విభజనకు ఆంధ్రప్రదేశ్ నాయకులు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. హైకోర్టు నిర్మాణానికి వారికి నిధులిస్తే సరిపోతుందని విభజన బిల్లులోనే ఉందన్నారు. 1956 నుండి పనిచేసిన 250మంది హైకోర్టు జడ్జీల్లో తెలంగాణ వారు 35మందే ఉన్నారని తెలిపారు. హైకోర్టు విభజన జరగకుంటే కిందిస్థాయి కోర్టులపై ప్రభావం పడుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 90 కార్పొరేషన్లు ఉండగా, 60సంస్థల్లో మాత్రమే విభజన జరిగిందని చెప్పారు. షీలాబిడే అధ్వర్యంలో విభజన కమిటీ వేసినా ప్రక్రియ పూర్తికాలేదని, ఉద్యోగుల విభజనా పూర్తి కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం సత్వరమే కలుగజేసుకుని సమస్యలు పరిష్కరించాలని కోరారు. గజ్వేల్ మండలం ముట్రాజ్‌పల్లి, లింగరాజ్‌పల్లి గ్రామాల్లో కూడా పంటలను పరిశీలించారు. ఆయన వెంట రైతు జెఏసి జిల్లా నాయకులు పాపయ్య, చలపతిరావు ఉన్నారు.

ఐకాస బస్సు యాత్ర సందర్భంగా పంటను పరిశీలిస్తున్న కోదండరాం, ఇతర నాయకులు

తాత్కాలిక ఉపాధ్యాయులను నియమించాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పాఠశాలల్లో ఉన్న ఖాళీలల్లో తాత్కాలిక ఉపాధ్యాయులను నియమించాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటిఎఫ్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ. నర్సిరెడ్డి, చావ రవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.బదిలీలు, రేషనలైజేషన్ ప్రక్రియ పూరైన తర్వాత కూడా అన్ని జిల్లాల్లోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలు అధిక సంఖ్యలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు పాఠశాల విద్యా డైరెక్టర్ చిరంజీవులును కలిసి వినతి పత్రం ఇచ్చారు.

విద్యుద్ఘాతానికి రైతన్న బలి

- అప్పుల బాధతో మరో అన్నదాత మృతి

నవతెలంగాణ - బాల్కొండ -గజ్వేల్

విద్యుద్ఘాతంతో ఓ రైతు మృతి చెందాడు. ఈ సంఘటన నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలంలోని వెల్కటూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల తండాలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. బానావత్ ధూమానాయక్ (60) తన మొక్కజొన్నకు నీరు పారించేందుకు ఉదయం పొలానికి వెళ్లాడు. బోరు మోటారు పని చేయడం లేదని స్టార్టర్‌ను పరిశీలించాడు. ఈ క్రమంలోనే ఫ్యూజ్‌లో విద్యుత్ తీగలు తగిలి విద్యుత్‌షాక్‌కు గురై అపస్మారకస్థితిలోకి వెళ్ళాడు. ఇరుగుపొరుగు గమనించి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగానే మార్గ మధ్యలో మృతి చెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాడు. కాగా, అప్పుల బాధలు తాళలేక మరో రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మెదక్ జిల్లాలోని గజ్వేల్ మండలం బంగ్లా వెంకటాపూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన సుక్కి శంకరయ్య(50) తనకున్న మూడెకరాల వ్యవసాయ భూమిలో పత్తి, మొక్కజొన్న సాగు కోసం మూడు బోర్లు వేశాడు. చుక్క నీరు పడలేదు. ఇందుకు మూడు లక్షల రూపాయలు అప్పు కావడంతో అప్పు తీర్చేమార్గం లేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

ఎంపిల సస్పెన్షన్‌పై కాంగ్రెస్ నిరసన

ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

- పార్లమెంటు చరిత్రలోనే చీకటి రోజు :ఉత్తమ్, రఘువీరా

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ ఎంపిల సస్పెన్షన్‌పై ఆ పార్టీ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసింది. మంగళవారం బషీర్‌బాగ్ చౌరస్తా, గాంధీభవన్ జంక్షన్‌లో టిపిసిసి, ఏపిసిసి రాష్ట్ర కమిటీలు ఉమ్మడిగా ఆందోళన చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా పార్టీ నేతలు నల్లబ్యాడ్జీలు ధరించి, నోటికి నల్లబట్టలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. మోడీ డౌన్, డౌన్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జరిగిన జాతీయ కార్యదర్శి రామచంద్ర కుంతియా, టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి దానం నాగేందర్, మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ ప్రభాకర్, ఏపిసిసి అధ్యక్షులు ఎన్ రఘువీరారెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్, సీనియర్ నేత గౌతం తదితరులు పాల్గొన్నారు. అనంతరం గాంధీభవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రఘువీరారెడ్డి విలేకరులతో మాట్లాడారు. అవినీతికి పాల్పడిన వారు రాజీనామా చేయాలని కాంగ్రెస్ ఎంపిలు ప్రశ్నిస్తే వారిని సభ నుంచి సస్పెండ్ చేయడం పార్లమెంటు చరిత్రలో దుర్దినమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందన్నారు. వ్యాపం కుంభకోణంలో మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి అక్రమాలకు పాల్పడ్డట్లు ఆధారాలున్నాయని, లక్షలాది మంది విద్యార్థులకు సంబంధించి వేలాది కోట్ల రూపాయల అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు.దీనికి సంబంధించి ఎంతో మంది అనుమానాస్పదంగా మరణించారని ఇది అవినీతి కాదా అని ప్రశ్నించారు. ఆర్థిక నేరాలకు పాల్పడి విచారణలో ఉన్న లలిత్‌మోడీకి కేంద్ర మంత్రి సుష్మస్వరాజ్ అధికార దుర్వినియోగానికి పాల్పడి సహాయం చేయడం అవినీతి కాదా అని ప్రశ్నించారు. రాజస్థాన్ సిఎం వసుంధర రాజే సింధియా అక్రమాలకు పాల్పడిన వ్యక్తి వ్యాపారాలలో పెట్టుబడులు పెట్టడం అవినీతి కాదా అని నిలదీశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో అవినీతికి పాల్పడిన వారు రాజీనామాలు చేయాలని కోరుతూ పార్లమెంటులో కాంగ్రెస్ సభ్యులు అడిగితే అందుకు జవాబు చెప్పకుండా సభ నుంచి సస్పెండ్ నిరంకుశత్వమే అవుతుందన్నారు. అక్రమాలకు పాల్పడిన వారిని పక్కన పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఎంపిలను ఎలా సస్పెండ్ చేస్తారని ప్రశ్నించారు.

సచివాలయం ఎదుట ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

అపోలోకు ఉస్మానియా మృతదేహాలు?

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గత కొన్ని రోజులుగా ఉస్మానియా మార్చురీ నుండి మృతదేహాలు అక్రమంగా తరలుతున్నాయి. శిథిలావస్థలో ఉన్న ఉస్మానియా పాత భవనం స్థానంలో ట్విన్‌టవర్స్ నిర్మిస్తామని ప్రభుత్వం ప్రకటించడం...రోగులను తరలిస్తుండటం వంటి పనుల్లో అధికారులు బిజీగా ఉండటం అక్రమార్కులకు కలిసి వస్తోంది. సందట్లో సడేమియా అన్నట్లు అక్రమాలకు పాల్పడుతున్నారు. గత కొన్ని నెలలుగా ఆగిన ఈ వ్యవహారం మళ్లీ తెరమీదికి రావడంతో రోగులు, వారి బంధువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా సోమవారం ఉస్మానియా ఆస్పత్రి నుండి నాలుగు మృతదేహాలు హైదరాబాద్‌లోని అపోలో ఆస్పత్రికి తరలినట్లు సమాచారం. ఇందులో గాంధీ ఆస్పత్రి ఫోరెన్సిక్ విభాగంలో పనిచేసిన ఓ అధికారి హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవలే రాష్ట్రంలో మెడికల్ కౌన్సెలింగ్ పూర్తయిన నేపథ్యంలో విద్యార్థులకు ప్రాక్టికల్స్ కోసం మృతదేహాల అవసరం తప్పనిసరి. దీంతో కళాశాలల యాజమాన్యాలు ఇప్పటి నుండే ఆస్పత్రి మార్చురీ అధికారులతో భేరసారాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కొందరు ఫోరెన్సిక్ విభాగం అధికారులు, వైద్యులు కళాశాలల యాజమాన్యాలతో కుమ్మక్కై మృతదేహాలను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలిసింది.

నేడు పేట్లబుర్జ్‌కు రోగుల తరలింపు

ఇలా ఉండగా మంగళవారం నుండి ఉస్మానియా ఆస్పత్రిలోని జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీకి విభాగాలను పేట్లబుర్జ్ ఆస్పత్రికి తరలించనున్నారు. 480 మంది రోగులను ఇక్కడి నుండి తరలించనున్నారు. రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో సర్దుబాటు చేస్తామని తెలంగాణ డాక్టర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ బొంగు రమేష్ తెలిపారు.

బిఎస్‌ఎన్‌ఎల్ ఆధ్వర్యంలో సాంస్కృతిక పోటీలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బిఎస్‌ఎన్‌ఎల్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10:30గంటల నుండి గురువారం రాత్రి 8గంటల వరకు లక్డీకాపూల్‌లోని ఆస్మాన్‌మహన్ ఆడిటోరియంలో సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాత్రి 9గంటల నుండి ఉదయం 7గంటల వరకు నూరుశాతం ఔట్‌గోయింగ్, ఇన్‌కమింగ్ కాల్స్ సౌకర్యం కల్పిస్తూ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వేలాది మంది ఉద్యోగులు పాల్గొని ప్రతిభను కనబర్చాల్సిందిగా కోరారు. విజేతలుగా నిలిచిన వారిని సెప్టెంబర్ మొదటి వారంలో భువనేశ్వర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు పంపడం జరుగుతుంది. ప్రారంభ సభకు తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, ముగింపు ఉత్సవానికి ప్రముఖ టివి దర్శకులు నాగబాల సురేష్‌కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారు, అందరూ ఆహ్వానితులేనని పేర్కొన్నారు.

విద్యార్థులను ఈడ్చేశారు

- విద్యార్థి సంఘాల సచివాలయ ముట్టడి ఉద్రిక్తం
- సొంత రాష్ట్రంలోను విద్యపై ఎందుకీ వివక్ష?

సచివాలయం వద్ద విద్యార్థులను అరెస్టు చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ చేపట్టిన సచివాలయ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులపై పోలీసులు తమ ప్రతాపం చూపించారు. మహిళలు అని కూడా చూడకుండా ఈడ్చుకుంటూ వెళ్లి అరెస్టు చేశారు. దీంతో సచివాలయం వద్ద పోలీసులు, విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకుల మధ్య తోపులాట చేసుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సచివాలయాన్ని ముట్టడించడం కోసం విద్యార్థులు రెండు గ్రూపులుగా విడిపోయి పోలీసులను ముప్పుతిప్పలు పెట్టారు. దీంతో ఆగ్రహించిన పోలీసులు రహదా రులన్నిటినీ దిగ్బంధనం చేసి విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేశారు.

సొంత రాష్ట్రంలోనూ విద్యపై ఎందుకీ వివక్ష?

సొంత రాష్ట్రంలోనూ విద్య పట్ల వివక్ష కొనసాగుతోందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి బి సాంబశివ విమర్శించారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తు ప్రభుత్వ కళాశాలలను నిర్వీర్యం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే ఏళ్ల తరబడి ప్రభుత్వ కళాశాలల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ల పోస్టులను భర్తీ చేయకపోవడం, కళాశాలల్లో లైబ్రరీ, ఫర్నిచర్, ల్యాబ్ లాంటి మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు చెల్లించకుండా రాష్ట్ర సర్కార్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని, పాలకుల జీతాలు మాత్రం రెండింతలు పెంచుకోవడం సిగ్గు చేటన్నారు. ఫీజుల్లో కోతలు పెడితే ప్రభుత్వానికి వాతలు పెడుతామని ఆయన హెచ్చరించారు. ఫీజురీయంబర్స్‌మెంట్ చెల్లింపులో ఏ ఒక్క విద్యార్థికి అన్యాయం జరుగనివ్వమని ప్రకటించిన టిఆర్ఎస్ సర్కార్ గత ప్రభుత్వాల మాదిరిగానే అంక్షలు విధించే ఆలోచనలో ఉందన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. స్వరాష్ట్రంలోను విద్యా రంగంలో మార్పులు చోటు చేసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలోను కార్పొరేట్ విద్యా సంస్థల ఆదిపత్యమే కొనసాగుతుందని, అందులో విద్యార్థుల ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోవడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయంబర్స్‌మెంట్‌లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగం పట్ల ప్రభుత్వ తీరు మారకుంటే ప్రభుత్వానికి ఉద్యమాల ద్వారా తగిన బుద్ధి చెబుతామన్నారు. ఈ ఆందోళనలో పస్క నర్సయ్య, శివరామకృష్ణ, కోట రమేష్, స్టాలిన్, నాగేశ్వరరావు, పరుశురాం, సత్యవతి, మల్లేష్‌తో పాటు పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

NOTICE

Notice is hereby given that pursuant to Clause 41 of the Listing Agreement the 97th Meeting of the Board of Directors of the Company will be held on Wednesday **12th August 2015** at 8:45 am at its office location inter alia to consider and approve the Un-audited Financial Results for the Quarter Ended 30th June, 2015.

For SANKHYA INFOTECH LIMITED
Sd/-
N. Sridhar
Chairman & Managing Director

Place: Hyderabad
Date: 04.08.2015

VIVO BIO TECH LTD.
CIN : L65993TG1987PLC007163
Flat #608, 6th Floor, Lingajyur Complex, Himayat Nagar, Hyderabad - 500 029. Ph.no: 040-66784714
Email Id: investors@vivobio.com | Website : www.vivobio.com

NOTICE

Notice is hereby given pursuant to Clause 41 of listing Agreement that the meeting of Board of Directors of the Company is scheduled to be held on **12th August, 2015,** Wednesday, at 3.00 PM, at Registered Office of the Company *inter-alia*, to consider and adopt the Un-audited Financial Results along with the Limited Review Report for the Quarter ended **30th June 2015.**

For Vivo Bio Tech Ltd.
Sd/-
Ch. Varun Kumar
Company Secretary

Place: Hyderabad
Date: 03-08-2015

NOTICE

DQ Entertainment (International) Limited
Regd. Office: 644, Aurora Colony, Road no.3, Banjara Hills, Hyderabad - 500 034, Telangana-India.
Website: www.dqentertainment.com,
email: investor@dqentertainment.com
Tel: +91-40-23553726 & 27, Fax: +91-40-23552594
CIN: L92113TG2007PLC053585

Notice is hereby given that, pursuant to Clause 41 of the Listing Agreement, a meeting of the Board of Directors of the Company will be held at the Registered Office of the Company at Hyderabad on Thursday, August 13, 2015, interalia, to consider, approve and take on record the Un-audited Financial Results (Standalone and Consolidated) of the Company for the quarter ended June 30, 2015.

Place: Hyderabad
Date: 04.08.2015

For **DQ Entertainment (International) Limited**
Sindhu M.S.
Company Secretary

EXPRESSION OF INTEREST(EOI)

The ICSI-Hyderabad Chapter invites EOI from Corporates/NGOs rendering voluntary Social Service Activities especially those covered under Corporate Social Responsibility (CSR) as per Companies Act, 2013 having track record of at least 5 years.
Selected organisations will be recognised and their achievements will be showcased in our event of ICSI-CSR 5K Walk to be held on 9.8.2015 at Peoples Plaza, Necklace Road, Hyderabad
For Scope, pre-qualification criteria, and conditions and suggested response formats, please visit our website http://www.icsi.edu/hyderabad
Interested organisations who meet the pre-qualification criteria may furnish their EOI with all the necessary documents in a sealed cover along with the covering letter duly signed by an authorized signatory on or before 7th August, 2015 by 4 PM to the following address:

The Chairman
ICSI-Hyderabad Chapter
6-3-609/5, Ananad Nagar Colony Kharatabad
Hyderabad -500 004, Phone: 040-23325458, 7658983099
Email: hyderabad@icsi.edu

తెలంగాణ ప్రభుత్వము
రహదారులు & భవనముల శాఖబోధన్ డివిజన్
'ఇ'ప్రాక్యూర్‌మెంట్ ప్రకటన యొక్క జాబితా

నిట్ నం.& తేదీ: నిట్-74/2015-16 తేది: 29.07.2015. **పని పేరు:** 2015-16 సం॥ కొరకు నిజామాబాద్ జిల్లాలో కి.మీ.0/0 నుండి 3/140వరకు బోధన్ బైపాస్ రోడ్‌నకు ఇఆర్ (జిఎస్‌బి గ్రేడింగ్-2 ప్యాచ్ పని). **సుమారు అంచనా విలువ:** రూ. 10,00,000.00. 1) పనుల కొరకు టెండర్లు స్వీకరించుటకు చివరి తేది& సమయం: 17.08.2015న లేదా ముందుగా మ.3.30గం.ల వరకు. 2) సంబంధిత కార్యనిర్వాహక ఇంజనీరు పేరు& చిరునామా: కార్యనిర్వాహక ఇంజనీరు (ఆర్& బి) డివిజన్: బోధన్, ఫోన్ నం.94408 18094 (హెచ్‌డి-9948051960). 3) తదుపరి వివరాలను 'ఇ'ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ వద్ద www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. **సం/- కార్యనిర్వాహక ఇంజనీరు,**
DIPR No.1048/CL/ADVT/1/1/2015-16 (ఆర్& బి) డివిజన్, బోధన్.

Suryaamba Spinning Mills Limited
CIN NO. L18100TG2007PLC053831
Regd. Office : 1st Floor, Surya Towers, 105, S P Road, Secunderabad - 500 003

NOTICE

NOTICE is hereby given that pursuant to Clause 41 of the Listing Agreement a meeting of the Board of Directors of the Company will be held on Thursday, the 13th August, 2015 at Corporate office of the Company at A -101, Kanha Apartment,128, Chhaoni, Katol Road, Nagpur(MS) inter alia, to consider and approve the Un-Audited Quarterly Results for the quarter ended on 30th June, 2015.

For Suryaamba Spinning Mills Limited
Sd/-
(Virender Kumar Agarwal)
Managing Director
(DIN:- 00013314)

Place : Secunderabad
Date : 04-08-2015

KSK Energy Ventures Limited
Registered Office: 8-2-293/82/A/431/A, Road No.22, Jubilee Hills, Hyderabad - 500033, India.
Tel: 040 -2355 9922-25 Fax: 040-2355 9930 CIN: L45204AP2001PLC057199

NOTICE OF THE 15th ANNUAL GENERAL MEETING, E-VOTING INFORMATION AND BOOK CLOSURE

Notice is hereby given that the 15th Annual General Meeting (AGM) of KSK Energy Ventures Limited will be held on Wednesday, 26th August, 2015 at 1100 Hours at Plot No. 694, Road No.33, Jubilee Hills, Hyderabad - 500033 to transact the business as set out in the notice of the said Annual General Meeting (AGM).

Notice of the 15th AGM and Annual Report for the financial year 2014-15 have been sent to all the shareholders. The Notice of the 15th AGM and Annual Report for 2014-15 are also available on the Company's website "www.ksk.co.in".

Pursuant to the provisions of Section 108 of the Companies Act, 2013, Rule 20 of the Companies (Management and Administration) Rules, 2014, as substituted by the Companies (Management and Administration) Amendment Rules, 2015 and Clause 35B of the Listing Agreement, the Company is pleased to provide remote e-voting facility to members to cast their vote on all the resolutions set out in the Notice convening 15th AGM. The members may cast their vote electronically through electronic voting system of Karvy Computershare Private Limited (Karvy) from a place other than venue of AGM (remote e-voting). All members are informed that:

1. The Ordinary and the Special business as stated in the Notice of 15th AGM may be transacted through voting by electronic means;
2. The remote e-voting shall commence on 22nd August 2015 at 9.00 AM (IST) and end on 25th August 2015 at 5.00 PM (IST);
3. The Cut-off date for determining the eligibility to vote by electronic means or at the AGM is Wednesday, 19th August 2015;
4. Any person, who acquires shares of the Company and becomes a member of the Company after dispatch of the Notice of AGM and holding shares as on the cut-off date i.e. 19th August 2015, may obtain the login ID and password by sending a request at evoting@karvy.com. However, if a person is already registered with Karvy for e-voting then existing user ID and password can be used for casting vote;
5. Members may note that:
   a) The remote e-voting module shall be disabled by Karvy after the aforesaid date and time for voting and the remote e-voting shall not be allowed beyond the specified period;
   b) Once the e-vote on a resolution is cast by the members, they shall not be allowed to change it subsequently;
   c) The facility for voting through ballot paper shall be made available at the AGM for the members who have not cast their vote by remote e-voting;
   d) The members who have cast their vote by remote e-voting prior to the AGM may also attend the AGM but shall not be entitled to cast their vote again; and
   e) A person whose name is recorded in the register of members or in the register of beneficial owners maintained by the depositories as on the cut-off date shall be entitled to avail the facility of remote e-voting or voting at the AGM through ballot paper.

The Annual Report along with the Notice of AGM is available on the Company's website www.ksk.co.in and also available on the website of Karvy at www.karisma.karvy.com. The shareholders, who wish to receive physical copies of the Annual Report, may email their request to the Company at investors@ksk.co.in or to Registrar and Transfer Agent of the Company M/s. Karvy Computershare Private Limited at einward.ris@karvy.com

The Company has appointed Ms. Savita Jyoti, Company Secretary in Practice, Hyderabad (M.No.3738 & Practice No. 1796) as the Scrutinizer to scrutinize the voting and remote e-voting process in a fair and transparent manner.

For detailed instructions pertaining to remote e-voting, members may please refer to the section "Process for remote e-voting" in Notice of AGM. In case of queries or grievances pertaining to e-voting procedure, members may refer the Frequently Asked Questions(FAQs) for members available at the https://evoting.karvy.com or may contact Mr. Anandan K., Manager, Karvy Computershare Private Limited, Karvy Selenium Tower No.B, Plot No.31-32, Gachibowli, Financial District, Nanakramguda, Hyderabad - 500032 Ph: +91 040 67161591, email: anandan.k@karvy.com

for KSK Energy Ventures Limited
sd/-
M.S. Phani Sekhar
Company Secretary

Date : 4th August 2015
Place : Hyderabad

B N R UDYOG LIMITED
రిజిస్టర్డ్ ఆఫీస్: 6-3-650, 218, 2వ అంతస్తు, మహేశ్వరి ఛాంబర్స్, సోమాజిగూడ, హైదరాబాద్-500 082
CIN : L67120AP1994PLC018841

30 జూన్, 2015తో ముగిసిన త్రైమాసికానికి ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల నివేదిక

PART I (రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికానికి			మునుపటి సంవత్సరానికి
	30-06-2015 అడిట్‌చేయనివి	31-03-2015 అడిట్‌చేసినవి	30-06-2014 అడిట్‌చేయనివి	31-03-2015 అడిట్‌చేసినవి
1. ఆపరేషన్ల నుండి ఆదాయం				
ఎ) నికర అమ్మకాలు/ ఆపరేషన్ల నుండి ఆదాయం	37.43	54.21	48.70	234.01
బి) ఇతర ఆపరేటింగ్ ఆదాయం	3.67	9.91	6.32	32.60
ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	41.10	64.12	55.02	266.61
2. వ్యయాలు				
ఎ) షిప్‌స్టాక్ గూడ్స్, వర్క్ ఇన్ ప్రోగ్రెస్ మరియు స్టాక్ ఇన్ ట్రేడ్ యొక్క ఇన్వెంటరీస్‌లో మార్పు	..	..	..	..
బి) ఉద్యోగి ప్రయోజన ఖర్చులు	22.53	33.24	27.02	110.75
సి) తరుగుదల మరియు విమోచన వ్యయాలు	6.39	14.62	6.27	59.60
డి) ఇతర వ్యయాలు	12.25	9.49	7.28	72.76
మొత్తం వ్యయాలు	41.17	57.35	40.57	243.11
3. ఇతర ఆదాయం, ఆర్థిక ఖర్చులు మరియు మినహాయింపుల ఐటంలకు ముందు ఆపరేషన్ల నుండి లాభం (1-2)	-0.07	6.77	14.45	23.50
4. ఇతర ఆదాయం	2.86	2.14	3.85	12.72
5. ఫైనాన్స్ ఖర్చులు & మినహాయింపు ఐటంలకు ముందు సాధారణ కార్యకలాపాల నుండి లాభం (3 +4)	2.79	8.91	18.30	36.22
6. ఫైనాన్స్ ఖర్చులు	0.05	0.07	0.27	0.67
7. మినహాయింపుగల ఐటంలకు ముందు కాని ఫైనాన్స్ ఖర్చుల తదనంతర సాధారణ కార్యకలాపాల నుండి లాభం (5-6)	2.74	8.84	18.03	35.55
8. మినహాయింపుగల ఐటంలు	..	..	..	0.98
9. మన్నుపు ముందు సాధారణ కార్యకలాపాల నుండి లాభం (7+8)	2.74	8.84	18.03	36.53
10. మన్నుపు వ్యయాలు	..	..	..	-1.47
11. మన్నుపు తదనంతర సాధారణ కార్యకలాపాలనుండి నికర లాభం/ నష్టం (9-10)	2.74	8.84	18.03	38.00
12. చెల్లించిన తుఓచ్చి వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- వాటా ఒక్కింటికి)	300.00	300.00	300.00	300.00
13. గత అకౌంటింగ్ సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్ ప్రకారము రివాల్యుయేషన్ రిజర్వులు మినహా రిజర్వులు	..	..	..	106.50
14. వాటా ఒక్కింటికి రాబడి (ఇపిఎస్)-రూ. వాటాకు				
వాటా ఒక్కింటికి రాబడి బేసిక్ & డిల్యూటెడ్ (ఇపిఎస్) (వార్షికం కానిది)	0.09	0.29	0.60	1.27

Part II

A. సెగ్మెంట్ రిపోర్టింగ్ వివరాలు				
1. పబ్లిక్ సెగ్మెంట్ రిపోర్టింగ్				
- వాటాల సంఖ్య	863308	858367	1108315	858367
- సెగ్మెంట్ రిపోర్టింగ్ శాతం	28.78%	28.61%	36.94%	28.61%
2. ప్రమోటర్స్ మరియు ప్రమోటర్ గ్రూప్ సెగ్మెంట్ రిపోర్టింగ్				
ఎ) తాకట్టు/ ఎన్‌కంబర్డ్				
- వాటాల సంఖ్య	NIL	NIL	NIL	NIL
- వాటాల శాతం (ప్రమోటర్ మరియు ప్రమోటర్ గ్రూప్ యొక్క మొత్తం సెగ్మెంట్ రిపోర్టింగ్ శాతంగా)	NIL	NIL	NIL	NIL
- వాటాల శాతం (కంపెనీ యొక్క మొత్తం వాటా మూలధనం శాతంగా)	NIL	NIL	NIL	NIL
బి) నాన్-ఎన్‌కంబర్డ్				
- వాటాల సంఖ్య	2136692	2141633	1891685	2141633
- వాటాల శాతం (ప్రమోటర్ మరియు ప్రమోటర్ గ్రూప్ యొక్క మొత్తం సెగ్మెంట్ రిపోర్టింగ్ శాతంగా)	100%	100%	100%	100%
- వాటాల శాతం (కంపెనీ యొక్క మొత్తం వాటా మూలధనం శాతంగా)	71.22%	71.39%	63.06%	71.39%

వివరాలు	30.06.2015తో ముగిసిన 3 నెలలకాలానికి			
B. పెట్టుబడిదారుని ఫిర్యాదులు	ప్రారంభంలో	స్వీకరించినవి	పరిష్కారం కానివి	పెండింగులో ఉన్నవి
త్రైమాసిక